:: "శ్రీమద్భగవద్గీత" – శ్రీకృష్ణ సంకీర్తన – 07.12.2020 ::

01. పల్లవి : శ్రీకృష్ణాయను నామమంత్ర రుచి సిద్ధించుట నాకెన్నటికో ।
శ్రీగురు పాదాబ్జంబులు మదిలో స్థిరముగ నిలచేదెన్నటికో ॥ ॥ శ్రీకృష్ణా ॥

02. చరణం : మరువక మాధవ మహిమలు పొగడే మర్మము తెలసేదెన్నటికో ।
హరి హరి హరియని హరినామామృత పానము జేసేదెన్నటికో ॥ ॥ శ్రీకృష్ణా ॥

03. చరణం : శ్రీ రఘురాముని శుభచరితంబులు భజియించుట నాకెన్నటికో ।
సద్గురు రాయుని సన్నిధిలో పరిచారకుడయ్యేదెన్నటికో ॥ ॥ శ్రీకృష్ణా ॥

04. చరణం : కమలాక్షుని నా కన్నుల చల్లగ కని సేవించేదెన్నటికో ।
లక్షణముగ శ్రీ లక్ష్మీరమణుని దాసుడనయ్యేదెన్నటికో ॥ ॥ శ్రీకృష్ణా ॥

05. చరణం : ఆత్మలోన పరమాత్ముని జూచే మాలము తెలసేదెన్నటికో ।
పద్మదళాక్షుడు అభయములొసగి నా పాలిట నిలచేదెన్నటికో ॥ ॥ శ్రీకృష్ణా ॥

06. చరణం : పంచాక్షరీ మంత్రము మదిలో విడువక పఠియించుట నాకెన్నటికో ।
ఆదిమూర్తి శ్రీ అమర నారేయణ భక్తుడనయ్యేదెన్నటికో ॥ ॥ శ్రీకృష్ణా ॥

- - -